ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 27.5
కనిష్ఠం 19.0



ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
5
ఆదివారం 1 డిసెంబరు 2024



యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు
3న ఆలయ హుండీల లెక్కింపు 7

99.70శాతం సర్వే పూర్తి

- రాష్ట్రంలో రెండో స్థానంలో జిల్లా
- సర్వే వివరాలన్నీ ఆన్‌లైన్
- 98.72శాతం డేటా ఎంట్రీ పూర్తి
- గ్రామీణంలో తగ్గి, పట్టణంలో పెరిగి..



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. జిల్లాలో ఇప్పటివరకు 99.70శాతం మేర సర్వే పూర్తయింది. త్వరలో సర్వేను వంద శాతం పూర్తి చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సర్వే నిర్వహణతోపాటు డేటా ఆన్‌లైన్‌లో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో నిలిచింది. ఈ సర్వే ద్వారా జిల్లాలో మొత్తం 2,60,559 కుటుంబాలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,47,354 గృహాలకు అధికారులు తొలుత స్టిక్కర్లు అంటించి ఆ తరువాత కుటుంబ వివరాలను సేకరించారు. ప్రతీ 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించారు. జిల్లాలో మొత్తం 1800బ్లాక్‌లు వచ్చాయి. ఒక్కో బ్లాక్‌కు ఒక ఎన్యూమరేటర్‌ను కేటాయించారు. వారు నవంబరు 6, 7, 8 తేదీల్లో ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. 9వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు సర్వే చేపట్టారు. ఒక్కో ఎన్యూమరేటర్ రోజుకు 10 ఇళ్ల చొప్పున 15 రోజుల్లో 150ఇళ్ల సర్వే పూర్తి చేశారు. జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్‌లో 250 ఇళ్లు ఉంటే మొదటి 150 ఇళ్లకు ఒకరు, మిగతా 100 ఇళ్లకు ఇంకో ఎన్యూమరేటర్‌ను కేటాయించారు. ఈ బ్యాక్‌లను 100/ఎ, 100/బీగా గుర్తించారు. అధికారుల నిర్వహించిన సర్వేలో జిల్లాలోని 17 మండలాల్లో మొత్తం 2,60,559 కుటుంబాలు ఉన్నట్టు లెక్కతేలింది. ఇప్పటివరకు 99.70శాతం మేర సర్వే పూర్తయింది. ఇప్పటివరకు 2.47లక్షల మేరకు డాటా అప్‌డేషన్ పూర్తయింది. మొత్తం 98.72శాతం మేర డేటా ఎంట్రీ పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా డేటా ఎంట్రీ కేంద్రాల్లో లాగిన్‌లు పెంచి, ఆపరేటర్లతో పకడ్బందీగా చేపడుతున్నారు. ఇంటింటి సర్వే వివరాలు ఏ రోజుకారోజు మండలాల వారీగా అధికారులు పర్యవేక్షణలో 10మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్ చేస్తున్నారు. డేటా ఎంట్రీ అనంతరం సమగ్ర వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నారు.

34వేల కుటుంబాల లెక్క తేల్చనున్న అధికారులు

హైదరాబాద్ నగరానికి జిల్లా చేరువలో ఉండటంతో, ఈ ప్రాంత వాసులు కొందరు

- మిగతా 8వ పేజీలో

హెచ్‌ఐవీ (ఎయిడ్స్) సమాజాన్ని వణికించింది. గతంలో అవగాహన లేక ఎక్కువ మంది వ్యాధిగ్రస్థులు ఉండేవారు. హెచ్‌ఐవీ శారీరక సంబంధాలతో వ్యాపించే వ్యాధి కావడంతో ఎవ్వరికీ చెప్పుకోలేక, అవగాహన లేక వ్యాధి తీవ్రత ఎక్కువై మృత్యు ఒడికి చేరినవారు ఉన్నారు. ప్రజలు భయాందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఎయిడ్స్‌ను అంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా హెచ్‌ఐవీ దరిచేరకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించింది. వ్యాధిగ్రస్థులు సైతం ముందుకు వచ్చి చికిత్స తీసుకోవడం ప్రారంభించారు. క్రమంగా హెచ్‌ఐవీ ఉమ్మడి జిల్లాలో తగ్గుముఖం పడుతూ వచ్చింది. అయితే ఇటీవల ఎయిడ్స్ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో నూతనంగా వ్యాధిగ్రస్థులను గుర్తించారు. వారికి ఉచితంగా మందులు అందిస్తున్నారు. డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం..

- (ఆంధ్రజ్యోతి,సూర్యాపేట(కలెక్టరేట్)



నిశ్శబ్దాన్ని ఛేదిస్తున్నారు

- ఉమ్మడి జిల్లాలో 11,933 మంది హెచ్‌ఐవీ బాధితులు
- ఉమ్మడి జిల్లాలో తగ్గుముఖం పట్టిన ఎయిడ్స్
- నేడు ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 11,933 మంది హెచ్‌ఐవీ బాధితులు ఉన్నారు. అందులో నల్లగొండ జిల్లాలో 6,910 మంది, సూర్యాపేట జిల్లాలో 4,019 మంది, యాదాద్రి జిల్లాలో 1,004 మంది ఉన్నారు. వీరందరికీ ఏఆర్‌టీ కేంద్రాల ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందజేస్తున్నారు. కాగా, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు నల్లగొండ జిల్లాలో 42,539 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 277 మందికి హెచ్‌ఐవీ పాజిటివ్ వచ్చింది. సూర్యాపేట జిల్లాలో 21,496 మందికి పరీక్షలు నిర్వహించగా 153 మందికి, యాదాద్రి జిల్లాలో 24,318 మందికి పరీక్షలు చేయగా 90 మందికి హెచ్‌ఐవీ పాజిటివ్ తేలింది.

హెచ్‌ఐవీ బాధితులకు ఆసరాగా



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హెచ్‌ఐవీ బాధితులకు ఎయిడ్స్ కంట్రోల్ విభాగం ఆసరాగా ఉంటోంది. బాధితుల్లో పేదలు ఉంటే వారికి ప్రభుత్వం ఆసరా ఫించన్ ఇస్తోంది. నల్లగొండ జిల్లాలో 2,016 మందికి, సూర్యాపేట జిల్లాలో 1,209 మందికి, యాదాద్రి జిల్లాలో 327 మంది హెచ్‌ఐవీ బాధితులకు ప్రభుత్వం ఆసరా ఫించన్లు నెలనెలా ఇస్తోంది. వీరేగాక గర్భిణులకు పరీక్షలు చేయగా నల్లగొండ జిల్లాలో 30 మందికి హెచ్‌ఐవీ పాజిటివ్ వచ్చింది. వారికి వైద్యుల పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రసవాలు చేశారు. సూర్యాపేట జిల్లాలో 15 మంది గర్భిణులు, యాదాద్రి జిల్లాలో 12 మంది గర్భిణులకు హెచ్‌ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రసవాలు చేయించారు. అంతేగాక పుట్టిన పిల్లలకు హెచ్‌ఐవీ రాకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లా న్యాయ సేవా సదన్ సహకారంతో పడుపు వృత్తి, స్వలింగ సంపర్కుల్లో రేషన్‌కార్డులు లేని వారికి ఒక్కొక్కరికి 10కిలోల చొప్పున ఉచిత బియ్యం ప్రభుత్వం పంపిణీచేస్తోంది. హెచ్‌ఐవీ పాజిటివ్‌గా వచ్చిన వారు కొంతకాలం వరకు మందులు వాడి బంద్ చేసినా, వారిని తిరిగి గుర్తించి మందులు అందజేస్తున్నారు.



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హెచ్‌ఐవీ కేసులు ఇలా..

జిల్లా	ఈ ఏడాది ఏప్రిల్-అక్టోబరు వరకు చేసిన పరీక్షలు	గుర్తించిన హెచ్‌ఐవీ కేసులు	మొత్తం హెచ్‌ఐవీ బాధితులు
నల్లగొండ	42,539	277	6,910
సూర్యాపేట	21,496	153	4,019
యాదాద్రి	24,318	90	1,004
మొత్తం	88,353	520	11,933

సంచార సురక్ష పరీక్షా కేంద్రాల ఆధ్వర్యంలో

ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో సంచార సమీకృత పరీక్షా కేంద్రాల ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించారు. వీరితో పాటు నల్లగొండ జిల్లాలో 3,163 మంది సుఖవ్యాధి గ్రస్థులకు పరీక్షలు నిర్వహించి అందులో 2,514 మందికి సుఖవ్యాధులు ఉన్నట్టు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. అదేవిధంగా 3,470 మంది సెక్స్ వర్కర్లకు, 1,528 మంది స్వలింగ సంపర్కులకు ప్రతీ మూడు నెలలు, ఆరు నెలలకు పరీక్షలు చేయిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 1,797 మంది సుఖవ్యాధిగ్రస్థులు ఉండగా, వారిలో 1,646 మందికి చికిత్సలు, 2,600 మంది సెక్స్ వర్కర్లు, 27 మంది స్వలింగ సంపర్కులు, యాదాద్రి జిల్లాలో 1,624 మంది సుఖ వ్యాధిగ్రస్థుల్లో 1,317 మందికి

- మిగతా 7వ పేజీలో

ముంపు నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తాం

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



మండలి చైర్మన్ గుత్తాకు వినతిపత్రం అందజేస్తున్న నిర్వాసితుల ప్రతినిధులు

భువనగిరి రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురవుతున్న మండలంలోని బీయన్‌తిమ్మాపురం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం మండలంలోని బీయన్‌తిమ్మాపురం ముంపు నిర్వాసితులు ఆయనను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం రూ.50కోట్ల నిధులను మంజూరు చేసిందని, మిగతా పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. సుమారు రూ.220కోట్లు మంజూరు చేస్తే ముంపు గ్రామానికి సంబంధించి పట్టా, కబ్జా భూముల పరిహారంతోపాటు అన్ని సమస్యలు తీరుతాయని మంత్రికి వివరించారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉడుత శారద అంజనేయులు, ముంపు నిర్వాసిత ప్రతినిధులు డొంకెన హరినాథ్, నర్సింహాచారి పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం



గంజ్ ప్రభుత్వ పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న వామపక్ష విద్యార్థి సంఘాలు

రాష్ట్రంలో విద్యా సంస్థల్లో ఆహార కల్తీ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన ప్రభుత్వ పాఠశాలల బంద్ శనివారం విజయవంతమైంది. ఉదయం నుంచే ఆయా సంఘాల నాయకులు పాఠశాలలకు చేరుకొని మూసివేయించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. 8

ఎత్తు పెంచారు.. జనాన్ని ముంచారు



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండకింద ప్రధాన సింహద్వారాన్ని కమ్మేస్తూ నిర్మించిన బ్రిడ్జితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గుట్ట పట్టణాన్ని బ్రిడ్జి రెండు భాగాలుగా విడదీసిందని స్థానికులు, సుమారు ఆరు మీటర్ల ఎత్తులో రిటైనింగ్ వాల్ నిర్మించడం, సుమారు అరకిలోమీటర్ మీర ఇది విస్తరించడంతో కొండకిందకి దిగే భక్తులు ఇక్కడ ఆగకుండా వెళ్లిపోతున్నారు. దీంతో రోడ్డు వెంట అనేక ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులు రోడ్డున పడినట్లయింది. వీరి వ్యాపారం సాగక, పూట గడవని పరిస్థితి నెలకొంది. దీంతో బ్రిడ్జిని తొలగించాలన్న డిమాండ్‌ను తెరపైకి వచ్చింది.

7

- ఆంధ్రజ్యోతి,యాదగిరిగుట్ట రూరల్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



కొలనుపాకలో ట్రాక్టర్‌పై వెళ్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావు

ఆలేరు రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం కొలనుపాకలో జరిగిన రైతు పండుగ వేడుకల్లో కలెక్టర్ హనుమంతరావుతో పాల్గొన్నారు. ముందుగా ఆలేరులోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నమోదవుతున్న డేటా ఎంట్రీని పరిశీలించారు. అనంతరం కొలనుపాకలో రైతులతో కలిసి ట్రాక్టర్ పై ప్రయాణించారు. బస్సులో ప్రయాణికులను, హోటల్‌లో ఉన్న గ్రామస్థులను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన రైతు పండుగ సదస్సు లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలతో పాటు రైతన్నలకు ఇచ్చిన హామీలను వందశాతం నెరవేర్చిందన్నారు.

తమ ప్రభుత్వంలో ప్రజలు, రైతన్నలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో రూ.201.93 కోట్ల రుణమాఫీ చేశామన్నారు. గత పాలకులు మాయ మాటలు చెప్పి కాలయాపన చేయగా, మా ప్రభుత్వం రైతును రాజును చేసిందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ పద్మజ, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీశైలం, అశోక్, వెంకటేశ్వర్‌రాజు, సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

భువనగిరి (కలెక్టరేట్), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నేటి నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై శనివారం అదనపు కలెక్టర్లు, డీసీపీ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత జిల్లా అధికారులతో ఆయన గూగుల్ మీట్‌లో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలను చేపట్టి రోజువారీ నివేదికలను డాక్యుమెంటరీ ద్వారా సమర్పించాలన్నారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం ఒక సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై నేడు విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయన్నారు. గూగుల్ మీట్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, డీసీపీ రాజేష్‌చంద్ర, జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి, డీఆర్‌డీవో టి.నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ ఎకరాకు సాగునీరందిస్తా

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



రామాజీపేట చెరువు వద్ద పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆలేరు నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సాగునీరందిస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. శనివారం గుట్ట మండలంలోని చొల్లేరు, మల్లిగూడెం, రామాజీపేట, తాళ్లగూడెం గ్రామాల్లో చెరువుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు గోదావరి జలాలతో 110 చెరువులను నింపామని, గత ప్రభుత్వం ఆలేరు ప్రాంతంపై పగబట్టి సాగునీరు ఇవ్వలేదన్నారు. దీంతో ఆలేరు ఎడారిగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మిషన్‌భగీరథ ద్వారా ఆలేరు, భువనగిరి, జనగామ ప్రాంతాలకు తాగునీరందించడానికి రూ.201కోట్ల పైలాన్ ప్రారంభించామన్నారు. ప్రతీ ఇంటికి మిషన్‌భగీరథ ద్వారా అందిస్తామని నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరు గ్యారెంటీల పథకాలను సైతం తప్పకుండా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, నాయకులు ముక్కెర్ల మల్లేశంయాదవ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, సీస మనోహర్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.

కేసీఆర్ చొరవతోనే ఆలేరుకు సాగునీరు

మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

మోటకొండూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ చొరవతోనే నేడు ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు వస్తున్నాయని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించిన కేసీఆర్, రాష్ట్ర రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చారని చెప్పారు. ఈప్రాజెక్టులకు సంబంధించిన కాల్వలను నియోజకవర్గంలో పూర్తి చేసినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ తట్టెడు మట్టి ఎత్తలేదన్నారు. అలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు వస్తున్నాయంటే , అవి ముమ్మాటికి కేసీఆర్ వల్లే అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, దీంతో దళారులకు ధాన్యాన్ని అమ్ముకుని నష్ట పోతున్నారని ఆరోపించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూమండ్ల అయిలయ్య మాతృమూర్తి ఎట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజా జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదగిరి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, గడ్డమీది రవీందర్, బురాన్, జంగారెడ్డి, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

సాగు నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బస్వాపురం తూము ద్వారా నీటి విడుదల చేసి పూలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రైతులకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి నియోజకవర్గ పరిధిలోని వడపర్తి, తాజ్‌పూర్, అనంతారం, హన్మాపురం చెరువులను నింపేందుకు ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి, నీటి పారుదల ఈఈ కుర్షిద్, బస్వాపూర్ రిజర్వాయర్ మేనేజర్ రమణారెడ్డితో కలిసి కాల్వలను పరిశీలించారు. బస్వాపురం ప్రధానకాల్వ నుంచి వచ్చే తూము ద్వారా నీటిని విడుదల చేసి పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లోని చెరువులు నిండి సాగు నీరందుతుందని, దీంతో ఆయా దిగువ ప్రాంతాల్లో ప్రధానంగా భూగర్భజలాలు పెరిగే అవకాశముందన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, గ్రంథాలయ, మునిసిపల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు అవేస్ చిస్తీ, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రేఖ బాబురావు, నాయకులు తాడూరి నర్సింహ, నరాల నిర్మల, చిక్కుల వెంకటేశ్, ఎడ్ల శ్రీనివాస్, పిట్టల బాలరాజు, పాశం శివ, రాంపల్లి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పదివేల రంగుల అద్భుతం

- వినూత్న వస్త్రాల తయారీలో వస్త్రశిల్పి బోగ బాలయ్య
- వ్యాట్ అండ్ ఎకో ఫ్రెండ్లీ రంగులతో వస్త్రాల తయారీ

6

పదివేల రంగుల అద్భుతం

● వినూత్న వస్త్రాల తయారీలో వస్త్రశిల్పి బోగ బాలయ్య
● వ్యాట్ అండ్ ఎకో ఫ్రెండ్లీ రంగులతో వస్త్రాల తయారీ

'చేనేత రంగంలో సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే, కొత్త పుంతలు తొక్కిస్తున్నారు యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లికి చెందిన బోగ బాలయ్య ఆయన సతీమణి సరస్వతీ. ఏడు రంగుల హరివిల్లు వర్ణాలను చూస్తూ విస్తుపోతుంటాం.. అలాంటిది చేనేత ఇక్కత్ వస్త్రాన్ని పదివేల రంగుల షేడ్స్‌తో మగ్గంపై నేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. తమ సృజనతో 'సంత్ కబీర్' పురస్కారాన్ని పొందారు. కొత్తగా శాలువాపై పదివేల రంగుల డిజైన్లతో ఇండియా మ్యాప్‌ను ఆవిష్కరించి అందరినీ అబ్బురపరుస్తున్నారు.'

(ఆంధ్రజ్యోతి-భూదాన్‌పోచంపల్లి)

ఇక్కత్ వస్త్రాల తయారీలో వినూత్న ప్రయోగాలు చేస్తున్న యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లికి చెందిన చేనేత కళాకారుడు బోగ బాలయ్య ఆయన సతీమణి సరస్వతీ తాజాగా మగ్గంపై డబుల్ ఇక్కత్ విధానంలో రుమాలు(స్కార్ఫ్)పై ఇండియా మ్యాప్ నేసి అందరితో ప్రశంసలు అందుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను పురస్కరించుకుని తన దేశ భక్తి చాటేందుకు బాలయ్య ఇండియా మ్యాప్, మధ్యన చరఖా రాట్నం వచ్చేట్లుగా స్కార్ఫ్ నేశారు. ఇందుకోసం మృదువుగా ఉండే ప్రత్యేకమైన నూలును తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు నుంచి తెప్పించారు. అలాగే పర్యావరణ హితమైన ఎకో ఫ్రెండ్లీ వ్యాట్ రంగులను వినియోగించారు. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా పదివేల రంగుల(షేడ్స్)తో కూడిన షేడ్స్‌తో అద్భుతమైన డిజైన్లు రూపొందించారు. సాంప్రదాయ చేనేత వస్త్రాల్లో ఇన్ని రంగులు వాడటం చాలాఅరుదు. అయినా సరే బోగ బాలయ్య సాహసం చేశాడు. రెండేళ్లుగా తాను అనుకున్న విధంగా కష్టపడి మగ్గాన్నే తన క్యాన్వాస్‌గా మార్చుకుని వస్త్రంపై రంగుల ప్రపంచాన్ని ఆవిష్కరించారు. 46/46 అడుగుల సైజులో పదివేల రంగుల షేడ్స్‌తో మెర్సరైజ్డ్ కాటన్ ఇక్కత్ వస్త్రాన్ని ఆవిష్కరించారు. ఈ వస్త్ర తయారీలో రసాయాల జాడలేని పర్యావరణ హితమైన రంగులు వాడినట్లు సగర్వంగా చెబుతున్నారు బోగ బాలయ్య - సరస్వతీ. బాలయ్య ఇప్పటికే వినూత్న డిజైన్లతో ఇక్కత్ చీరలను నేసి 2021లోనే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాన్ని అప్పటి మంత్రి కేటీఆర్ నుంచి అందుకున్నారు.



ఇక్కత్ రుమాలుపై ఇండియా మ్యాప్‌తో రూపొందించిన వస్త్రాన్ని రాష్ట్రపతి ముర్ముకు చూపుతున్న బోగ సరస్వతీ

చేనేత కళ..భళా!

పోచంపల్లి చేనేత 'ఇక్కత్' వస్త్రాలకు ఖండాంతర ఖ్యాతి ఉంది. చేనేత వస్త్ర తయారీలో కళాకారుల ప్రతిభ అసామాన్యం. చేనేత కళ అత్యద్భుతంగా ప్రదర్శించడంలో తెలంగాణ కళాకారులు అందెవేసిన చెయ్యిగా చాటుకున్నారు. భూదాన్‌పోచంపల్లి పట్టణానికి చెందిన బోగ బాలయ్య ఎన్నో అద్భుతమైన వస్త్ర కళాఖండాలను రూపొందించారు. ఈ నేపథ్యంలో వ్యాట్ అండ్ ఎకో ఫ్రెండ్లీ రంగులను ఉపయోగించి సుమారు 100 పూక చిటికీలు, 100 నిలువు చిటికీలను రూపొందించి అందులో పదివేల రంగులు వచ్చే విధంగా వివిధ రకాల షేడ్‌లను అద్ది తన చేనేత కళా ప్రతిభ ద్వారా పోచంపల్లి పట్టు చీరలు రూపొందించారు. అంతేగాక ఈ పట్టు చీరలు రెండు కొంగులు ఉండే విధంగా రూపొందించడం మరొక విశేషం.

వివిధ రకాల వస్త్రాలు తయారీ

పోచంపల్లి చేనేత వస్త్రాలు ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందేందుకు బాలయ్య, సరస్వతీ దంపతులు శ్రమిస్తున్నారు. 11 నెలల పాటు ఈ దంపతులు శ్రమించి ప్రత్యేక చీర తయారు చేశారు. సుమారుగా ముడి సరుకు, నూలు, రంగులు, రసాయనాలు తదితర ఖర్చులతో కలిపి కేవలం వస్త్ర తయారీకి సుమారు లక్ష రూపాయలు ఖర్చు చేశారు. బాలయ్య గతంలో 1,400 రంగులలో చీర నేశారు. ఒక చీరలో 121 రంగులు, 121 వివిధ ఆకృతులతో మగ్గంపై చీర చేశారు. ఈ వస్త్రాల తయారీలో ఆయన చూపిన ప్రతిభకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక రాష్ట్ర అవార్డును అందుకున్నారు. భారతదేశ పటంతో డబుల్ ఇక్కత్‌లో 10వేల రంగులతో వస్త్రాన్ని తయారు చేసి తన చేనేత కళను ప్రదర్శించారు.





పదివేల రంగులతో నేసిన ఇక్కత్ వస్త్రాన్ని చూపిస్తున్న చేనేత కళాకారుడు బోగ బాలయ్య

చేదోడుగా పనిచేస్తున్నా



తన భర్త చేనేత వృత్తిలో వినూత్నమైన డిజైన్ల తయారీ కోసం తపన పడుతుంటాడు. అతని లక్ష్య సాధనలో నావంతు చేదోడుగా కృషి చేస్తున్నా. చేనేత వస్త్ర తయారీ ప్రక్రియ చాలా కష్టమైనది. యారన్ బ్లీచింగ్ మొదలు, వార్పింగ్, డిజైనింగ్, టైయింగ్, డైయింగ్, చిట్కీ, ఆసుపోయడం, వార్పు సరిచేయడం, మగ్గంపై నేయడం తదితర ప్రక్రియల్లో ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ తనవంతు కృషి చేశా. చేనేత రంగంలో జాతీయ స్థాయి గుర్తింపు సాధించాలనే ఆయన తపనకు నా తోడ్పాటు అందిస్తున్నా.

బోగ సరస్వతీ

జాతీయ అవార్డు లక్ష్యం

తమ నూతన డిజైన్ల వస్త్రాలతో ఎంతోమంది అభినందనలు అందుకున్న బాలయ్య, సరస్వతీ దంపతులు జాతీయ అవార్డు లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంత్ కబీర్ అవార్డుతో పాటు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును బోగ బాలయ్య- సరస్వతీలు అందుకున్నారు. వారు ప్రస్తుతం మార్కెట్లోకి అధునాతనమైన డిజైన్లతో పలురకాల వస్త్రాలను ప్రవేశపెడుతూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఏనాటికైనా తాము జాతీయ అవార్డుకు ఎంపిక కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మాజీ మంత్రి కేటీఆర్, రాష్ట్ర చేనేత జౌళీ శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యయాదవ్, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు అభినందించారు.

● గుర్తింపు కోసం కష్టపడుతున్నా



గత 40 ఏళ్లుగా చేనేతనే నమ్ముకున్నా. గతంలో 1600 రంగుల మేళవింపుతో ఓ చీరను తయారు చేశాం, కానీ, అది పూర్తిగా గడులుగా ఉండటంతో సరైన గుర్తింపు రాలేదు. తిరిగి 121 వర్ణాలతో 121 డిజైన్లతో ఇక్కత్ చీరను నేశాం. మా శ్రమను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 'సంత్ కబీర్ అవార్డుకు' ఎంపిక చేసింది. తర్వాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాన్ని అందించింది. ఇప్పుడు వినూత్నమైన వస్త్ర తయారీతో పదివేల వర్ణ చిత్రాలతో రూపొందించిన ఇక్కత్ స్కార్ఫ్‌కు మరింత గుర్తింపు లభించేందుకు కృషి చేస్తున్నాం. ఈ వినూత్నమైన ఆవిష్కరణతో జాతీయస్థాయిలో గుర్తింపు సాధించాలనేది నా కోరిక. నా కష్టానికి తగిన గుర్తింపు వస్తుందనే నమ్మకంతో ఉన్నా'

బోగ బాలయ్య, పోచంపల్లి ప్రముఖ డిజైనర్

డ్రాగన్‌ఫ్రూట్స్ సాగు.. లాభాలు బాగు

● 30 గుంటల భూమి సాగుతో రూ.2 లక్షల వరకు ఆదాయం



మద్దిరాల మండల కేంద్రంలో సాగు చేస్తున్న డ్రాగన్‌ఫ్రూట్స్

మద్దిరాల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సాంప్రదాయ సాగు కన్నా అధిక దిగుబడి, లాభాలు వచ్చే పంట కోసం నూతన విధానంలో డ్రాగన్ ఫ్రూట్స్ సాగు చేసి ఆదర్శంగా నిలిచారు మద్దిరాల మండల కేంద్రానికి రైతు సూర మల్లమ్మ. వ్యవసాయం సాగు చేస్తే లాభాల కంటే నష్టాలే ఎక్కువగా వస్తుంటాయి. నాలుగు, ఐదు ఎకరాలు సాగు చేస్తే పెద్ద ఆదాయం ఉండదు. దీంతో తమకున్న 30గుంటల భూమిలో ఏదైనా అధిక దిగుబడి లాభాలు వచ్చే పంట సాగు చేయాలని తలంచి డ్రాగన్ ఫ్రూట్స్ సాగు ప్రారంభించి, లాభాలు అర్జిస్తున్నారు. 30గుంటల భూమిలో 1200 డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలను నాలుగేళ్లుగా పెంచారు. ఒక్కో మొక్కకు రూ.100 నుంచి రూ.150దాకా వెచ్చించి హైదరాబాద్ నుంచి కొనుగోలు చేశారు. మొక్కలు నాటి నుంచి రెండేళ్లకే డ్రాగన్‌ఫ్రూట్స్ అందుబాటులోకి వచ్చాయి. ఆరు నెలలకోసారి పెట్టుబడికి రూ.30వేలు ఖర్చు చేసి సాగు చేస్తున్నారు. ఆరు నెలలకు రెండు టన్నుల దిగుబడి వస్తుంది. ఒక్కో కిలో డ్రాగన్ ఫ్రూట్స్‌ను రూ.150 నుంచి రూ.200దాకా విక్రయాలు జరిపి లాభాలు పొందుతున్నారు. ఏడాదికి రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఆదాయం పొందుతున్నారు. వారానికోసారి డ్రిప్ ద్వారా మొక్కలను నీటిని అందజేస్తున్నారు. వ్యాపారులు తోట వద్దకు వచ్చి డ్రాగన్ ఫ్రూట్స్ కొనుగోలు చేస్తున్నారు.

ఆదాయం పర్వాలేదు



నాకున్న 30గుంటల భూమిలో డ్రాగన్‌ఫ్రూట్స్ సాగు చేశా. వేరే పంటలు వేస్తే అంతగా దిగుబడి రాక కూలీకి వెళ్లేవాళ్లం. ఈ డ్రాగన్‌ఫ్రూట్స్ సాగుతో అధికదిగుబడి వస్తుంది. వ్యాపారులు మా దగ్గరికి ఫ్రూట్స్ కొనుగోలు చేస్తున్నారు.

సూర మల్లమ్మ, మహిళా రైతు, మద్దిరాల

సీనియర్ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

హాలియా, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపికను డిసెంబరు 3వ తేదీన హాలియా మునిసిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.భూలోకరావు, జి.కర్తయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపేటలో మధ్యాహ్నం మూడు గంటలకు పోటీలు నిర్వహిస్తామని, ఎంపికలో పాల్గొనే క్రీడాకారినులు 75 కిలోల లోపు బరువు కలిగి ఉండాలన్నారు. అదే విధంగా తమ వెంట ఆధార్‌కార్డును తీసుకురావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబరు 7, 8, 9 , 10 తేదీల్లో రాష్ట్ర అంతర్‌జిల్లాల మహిళల కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

నిడమనూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ వివాహిత మృతి చెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం తుమ్మడం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోపోజు మధు భార్య మేరమ్మ(30) అనే వివాహిత కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం గ్రామంలో వ్యవసాయ కూలీ పనికి వెళ్లి రాత్రి ఇంటికి వచ్చింది. రాత్రి ఏడున్నర గంటల సమయంలో స్నానాల గదిలో స్నానం చేసి బయటకు వచ్చి తలుపులు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కుప్పకూలింది. గమనించిన కుటుంబ సభ్యులు కరెంటు వైర్లు లాగి హుటాహుటిన చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ వాహనంలో మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించగా వైద్యులు అప్పటికే ఆమె చనిపోయిందని నిర్ధారించారు. ఆమెకు నాలుగేళ్ల కుమారుడు శ్యాంసన్, ఆరేళ్ల కుమార్తె జెస్సీ ఉన్నారు. మేరమ్మ మృతితో భర్త మధు, పిల్లలు విలపిస్తున్నారు.

పిల్లలు కావడం లేదని ఆత్మహత్య



మునుగోడు రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మునుగోడు మండలం చీకటిమామిడి పరిధిలోని రాజీవ్‌నగర్ గ్రామంలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ రవి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్‌నగర్‌కు చెందిన గుర్రం సంపత్‌తో నకిరేకల్ మండలంలోని ఇటుకలపాడు గ్రామానికి చెందిన సంగీత(23)తో నాలుగేళ్ల కిందట వివాహమైంది. నేటికి పిల్లలు కాకపోవడంతో మనస్తాపానికి గురై మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుంది. ఇంటి పక్కన తెలిసిన వారు వెళ్లి చూడగా విగతజీవిగా కనిపించింది. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ రవి తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వివాహిత మృతి పట్ల ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ తెలిపారు.

కోతుల నుంచి తప్పించుకోబోయి...

భువనగిరి రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : బహిర్భూమికి వెళ్లిన యువకుడు కోతులు వెంటపడడంతో పరుగెడుతూ విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయిగిరి శివారులో శనివారం జరిగింది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో వారణాసి సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రం బక్సర్ జిల్లా హర్పూరు గ్రామానికి చెందిన వికాస్ కుమార్(22) జీవనోపాధి కోసం భువనగిరి శివారులోని రాయిగిరి స్టేషన్‌లో హమాలి పనిచేసుకుని జీవిస్తున్నాడు. అయితే ఈ నెల 28న సాయంత్రం 4.10 గంటలకు బహిర్భూమికి అని బయటకువెళ్లాడు. అయితే అక్కడ కోతుల గుంపు ఒక్కసారిగా వెంబడించడంతో భయభ్రాంతులకు గురై సమీంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైపు పరుగులు తీశాడు. ఆ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన అతడి సోదరుడు దినేష్‌కుమార్ హుటాహుటిన భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రికి వికాస్‌కుమార్‌ను తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. సోదరుడు దినేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతానికి గురై చికిత్స పొందుతూ..

మద్దిరాల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా మద్దిరాల ఎస్ఐ వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన దిగోజు వెంకన్న(60) మద్దిరాల మండలం కుంటపల్లి గ్రామంలో కోడి లింగయ్య ఎలక్ట్రికల్ పనిచేస్తున్నాడు. ఆ క్రమంలో నవంబరు 10న ఆకస్మాత్తుగా విద్యుత్ తెగి వెంకన్నపై పడడంతో విద్యుదాఘాతానికి గురై కింద పడడంతో గాయాలయ్యాయి. చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. వెంకన్నకు భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహానికి తుంగతుర్తి ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. వెంకన్న కుమారుడు మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెన్‌పహాడ్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ గోపీకృష్ణ తెలిపారు. సిబ్బందితో వెళ్లి అన్నారం సాగర్ ఎడమకాల్వ బ్రిడ్జిపై పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ల యజమానులు నాగులపహాడ్ గ్రామానికి చెందిన మామిడి లింగయ్య, కుక్కడపు గోవర్ధన్, కేసారం గ్రామానికి చెందిన రాపాని ఉపేందర్, రాపాని సత్యంలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



టమాట లోడు వాహనం బోల్తా

కోదాడ రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చిమిర్యాల వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం టమాట లోడుతో వెళ్తున్న వాహనం బోల్తాపడింది. విజయవాడ నుంచి కోదాడకు వస్తున్న ఈ వాహనం చిమిర్యాల క్రాస్‌రోడ్డు వద్దకు రాగానే డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బోల్తాకొట్టింది. దీంతో పెద్దఎత్తున టమాటాలు కిందపడిపోవడంతో దగ్గరలోని స్థానికులు టమాటాల కోసం ఎగబడ్డారు. దీంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని పక్కకి తీశారు. కింద పడిపోయిన టమాటాలను తిరిగి లోడ్ చేయించి పంపించి వేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.

గుర్తుతెలియని ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

మునుగోడు రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కిష్టాపురంలో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నందిపాటి ముత్తయ్య (59) వృద్ధాప్య పింఛన్ తీసుకొని సైకిల్‌పై వస్తున్నాడు. గ్రామ చౌరస్తాలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. ముత్తయ్యను చికిత్స నిమిత్తం స్థానికులు నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి ఆటోలో తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఆత్మకూరు(ఎం), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలకేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు మండలకేంద్రానికి చెందిన ఎలగందుల శ్రీనివాస్(ఆర్ఎంపీ) తన బైక్‌పై వస్తుండగా శనివారం మండలకేంద్రంలో ప్రధాన రోడ్డు పక్కన ఆగిఉన్న డీసీఎం వాహనాన్ని ప్రమాదవశాత్తు వెనుక నుంచి ఢీకొట్టి పడిపోయాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చిన్నారుల ఆహార అలవాట్లపై అవగాహన ఉండాలి



ఎయిమ్స్ దంత వైద్యవిభాగంలో దంతాల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న విభాగ అధిపతి అనురాగ్ నేవీ

● ఎయిమ్స్ దంత వైద్య విభాగ అధిపతి అనురాగ్ నేవీ

బీబీనగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల దంత ఆరోగ్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఎయిమ్స్ దంత వైద్య విభాగ అధిపతి అనురాగ్ నేవీ అన్నారు. శనివారం యాదాద్రిభువనగిర జిల్లా బీబీనగర్‌లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలోని దంత వైద్య విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ పీడో దాంటిక్స్ అండ్ ప్రీవెన్ట్యూ డెంటిస్టు పిలుపు మేరకు చిన్నపిల్లల దంత ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌తో పాటు జిల్లాలోని పోచంపల్లి, చౌటుప్పల్, వంకమామిడి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. అనంతరం అనురాఘ్ నేవీ మాట్లాడారు. దంతవైద్యులు దంతాల ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన అల్పాహారం అలవాట్లపై అవగాహన కల్పించారు. క్రీడా సమయాల్లో గాయాలైనప్పుడు ముందస్తు చికిత్స, అనుసరించాల్సిన పద్ధతులను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ అకడమిక్ డీన్ రాహుల్ నారన్, అభిషేక్ అరోరాతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి

చౌటుప్పల్ టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం డిసెంబరు 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, సమస్యలకు రాజీ మార్గంలోనే పరిష్కారం లభిస్తుందని, లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని, కేసుల నుంచి విముక్తి పొందాలని జడ్జి అన్నారు. కక్షిదారుల కేసుల పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు కృషి చేయాలని జడ్జి సూచించారు. సీఐలు మన్మథకుమార్, ఆంజనేయులు, ఎస్ఐలు భాస్కర్, జగన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, కార్యదర్శులు జల్లా రమేష్, ఎం నరసింహ, సీనియర్ న్యాయవాదులు బాల్యం వెంకటాచలపతి, తడక మోహన్, ఏ శ్రీనివాస్, జీ రవీందర్, పీ పరమేష్, జంగయ్య, ఖయ్యూమ్ పాషా, శ్రీశైలం, సత్యనారాయణ, రాఘవేంద్ర, కోర్టు సూపరింటెండెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్‌ను దుర్వినియోగపర్చిన వ్యక్తులపై కేసు నమోదు

మఠంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రం గ్రామపంచాయతీకి చెందిన నీటి సరఫరా ట్యాంకర్లను దుర్వినియోగం చేసిన వ్యక్తులను రిమాండ్‌కు తరలించి, ట్రాక్టర్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోషల్ రెస్పాన్స్‌బులిటీలో భాగంగా 2019లో సాగర్ సిమెంట్ యజమాన్యం పంచాయతీ అవసరాల కోసం అందజేసిన ట్రాక్టర్ ట్యాంకర్‌ను అప్పటి గ్రామసర్పంచ్‌లు మన్నెం శ్రీనివాస్ రెడ్డి, ఒకటో వార్డు మెంబర్ భర్త ఆరోగ్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ఇతర పనులకు వినియోగించారు. ట్యాంకర్‌ను ఓ ప్రైవేట్ కంపెనీలో లీజుకు పెట్టి తద్వారా వచ్చిన ధనాన్ని వారు స్వప్రయోజనాలకు వాడుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పంచాయతీ ఆస్తిని దుర్వినియోగం చేశారని, పంచాయతీ ఇన్‌చార్జి సెక్రటరీ మాడుగుల మట్టపల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.

ఇప్పుడైనా పరిష్కరిస్తారా?

భువనగిరి మునిసిపాలిటీలోని 8వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో చివరికి ఇలా ఫ్లెక్సీ ఏర్పాటుచేసి నిరసన తెలిపారు. పలు సమస్యలపై ఇప్పటికే నాలుగుమార్లు విన్నవించినా పరిష్కరించకపోవడంతో ఐదోమారు విన్నవించేందుకు రాంనగర్ యూత్ అసోసియేషన్ పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటుచేశారు. కాగా, ఈ ఫ్లెక్సీ ఏర్పాటు స్థానికంగా చర్చనీయాంశమైంది.

(స్టాఫ్‌ఫోటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, యాదాద్రి)




భువనగిరి మునిసిపల్ కార్యాలయం వెళ్లే దారిలో సమస్యలతో వెలసిన ఫ్లెక్సీ

రేపటి నుంచి యాదాద్రి జిల్లాలో

అధ్యయన యాత్ర

మోత్కూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చేనేత సమస్యలపై చేపట్టిన అధ్యయన యాత్ర డిసెంబరు 2న జిల్లాలోకి ప్రవేశిస్తుందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నవంబరు 22న హన్మకొండ మడికొండ టెక్స్‌టైల్ పార్క్ నుంచి బయలుదేరిన ఈ అధ్యయన యాత్ర డిసెంబరు 2న యాదాద్రి జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. 2న భువనగిరి నుంచి బయలుదేరి యాదగిరిగుట్ట, రఘునాథపురం, ఆలేరు, గుండాల, మోత్కూరు, 3న పుట్టపాక, సంస్థనారాయణపురం, 4న కొయ్యగూడెం, చౌటుప్పల్, నేలపట్ల, ఎల్లంకి, సిరిపురం, రామన్నపేట, బోగారం, వలిగొండ మీదుగా పర్యటించి 5న పోచంపల్లికి చేరుకుంటుందన్నారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం నర్సింహ, కూరపాటి రాములు, రామచంద్రం, ఆంజనేయులు ఆయన వెంట ఉన్నారు.

ఎత్తు పెంచారు.. జనాన్ని ముంచారు



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండకింద ప్రధాన సింహద్వారాన్ని కమ్మేస్తూ నిర్మించిన బ్రిడ్జి (రోడ్డుకు ఇరువైపులా రిటైనింగ్‌వాల్)తో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి గుట్ట పట్టణాన్ని, రెండు భాగాలుగా విడదీసిందని స్థానికులు, సుమారు ఆరు మీటర్ల ఎత్తులో రిటైనింగ్ వాల్ నిర్మించడం, సుమారు అరకిలోమీటర్ మీర ఇది విస్తరించడంతో కొండకిందకి దిగే భక్తులు ఇక్కడ ఆగకుండా వెళ్లిపోతున్నారు. దీంతో రోడ్డు వెంట అనేక ఏళ్లగా వ్యాపారం సాగిస్తున్న చిరు వ్యాపారులకు వ్యాపారం సాగక, పూట గడవని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో స్థానికులనుంచి బ్రిడ్జిని తొలగించాలన్న డిమాండ్‌ను తెరపైకి వచ్చింది.

- (ఆంధ్రజ్యోతి,యాదగిరిగుట్ట రూరల్)

» వ్యాపారాలు సాగడంలేదంటున్న వ్యాపారులు » బ్రిడ్జిని తొలగించాలంటున్న స్థానికులు

స్థానికుల వ్యాపారాలను పూర్తిగా దెబ్బతీయడమేగాక భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్న స్వామి వారి పాదాలు కనిపించకుండా పోయే పరిస్థితికి ప్రధాన అడ్డంకిగా ఈ బ్రిడ్జి మారింది. ప్రజలు, భక్తుల మనోభావాలకు విరుద్ధంగా మారిన బ్రిడ్జిని తొలగించడమే ఏకైకమార్గమన్న సామూహిక డిమాండ్ ప్రభుత్వం ముందుకు వెళ్లింది. ఎన్నికల ముందు స్థానిక నాయకులు బ్రిడ్జిని తొలగిస్తామని ఇచ్చిన హామీ కార్య రూపం దాల్చలేదు. గత ప్రభుత్వం రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ బ్రిడ్జిని కూల్చివేయలేక ప్రస్తుత ప్రభుత్వం సందిగ్ధంలో పడింది. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పరిష్కారం కనుగొనే పనిలో నిమగ్నమైయింది. యాదగిరిగుట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి పేరుతో ఏర్పడిన వైటీడీఏ కొండకింద పాత సింహద్వారాన్ని తొలగించి, నిర్మించిన బ్రిడ్జి స్థానిక వ్యాపారులకు శాపంగా మారింది. నిత్యం భక్తులతో కిటకిటలాడే వ్యాపారుల వ్యాపారం రిటర్నింగ్ వాల్(బ్రిడ్జి) నిర్మాణంతో చతకిలపడింది. వ్యాపారం చేసుకుని బతికే కుటుంబాలు వ్యాపారం సాగక ఇబ్బందులు పడుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణానికి ముందు అధికారులు అఖిల పక్షనాయకులు, స్థానిక ప్రజలతో చర్చించలేదు. అఖిలపక్ష, స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని బ్రిడ్జి నిర్మిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు. కోట్ల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని తొలగించడం అధికారులు, ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ప్రభుత్వ ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందోనని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

అఖిలపక్షాల వేర్వేరు ఆందోళనలు

గత ప్రభుత్వం నిర్మించిన బ్రిడ్జితో స్థానిక వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అఖిపక్ష నాయకులు ఇటీవల వేర్వేరుగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రిడ్జిని ఉంచే ప్రసక్తేలేదని నాయకులు తేల్చి చెప్పారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు, స్థానిక అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్ణయం రాలేదని, ఇప్పటికైనా ప్రజలు హర్షించే నిర్ణయం తీసుకోవాలని స్థానిక ప్రజలు, వ్యాపారులు ఎదరుచూస్తున్నారు.



యాదగిరిగుట్టలో నిర్మించిన బ్రిడ్జి

రెండుగ్రామాలను విడదీసిన బ్రిడ్జి

యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా నాలుగేళ్ల క్రితం పట్టణంలో కొండచుట్టూ రింగ్‌రోడ్డుతోపాటు సింహద్వారం నుంచి పాతగుట్ట చౌరస్తా వరకు ఫ్లైఓవర్‌బ్రిడ్జిని నిర్మించారు. ఈ బ్రిడ్జి కాస్త రెండు గ్రామాలైన గుండ్లపల్లి, యాదగిరిపల్లిని విడదీసింది. రోడ్డు విస్తరణలో అధిక సంఖ్యలో గృహాలు, దుకాణాలను కోల్పోయి రోడ్డునపడ్డారు. ప్రధానంగా రింగ్ రోడ్డు నిర్మాణంలో అనవరసపు ఎత్తు పెంచడంతో విధిలేక ఫ్లైఓవర్‌బ్రిడ్జిని నిర్మించారు. ఫలితంగా ప్రయోజనాలు దేవుడెరుగు ప్రమాదాలకు నెలవుగా మారింది. చిన్నపాటి వర్షం వస్తే చాలు సింహద్వారం రింగ్‌రోడ్డుపైనుంచి వర్షం నీరు జలపాతాన్ని తలపిస్తోంది. దీంతో రోడ్డుపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుంది.

బ్రిడ్జి కారణంగానే ఇక్కట్లు

లక్ష్మీనరసింహస్వామి పాదాలు, ఆంజనేయ స్వామి ఆలయం బ్రిడ్జి కారణంగా కనిపించడం లేదు. బ్రిడ్జి ఎత్తుగా ఉండడంతో వ్యాపారులకు ఇక్కట్లు ప్రారంభమయ్యాయి. వ్యాపారులను కంట తడిపెట్టించే బ్రిడ్జి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి.

- ప్రవీణ్, యాదగిరిగుట్ట పట్టణవాసి

కూటికి కరువైపోతున్నాం

ఐదు సంవత్సరాల క్రితం నిర్మించి న బ్రిడ్జితో వ్యాపారం పూర్తిగా దెబ్బతిని కూటికి కరువైపోతున్నాం. గత ప్రభుత్వ అధికారుల అనాలోచిత నిర్ణయాలతో నిర్మంచిన బ్రిడ్జిని తొలగించి, వ్యాపారులను ఆదుకోవాలి.

- నర్సింహ, వ్యాపారి, యాదగిరిగుట్ట

ఉన్నతస్థాయి అధికారుల ప్లాన్ ప్రకారమే

గత ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారుల ప్లాన్ ప్రకారమే సింహ ద్వారానికి ఇరు పక్కల (రిటైనింగ్ వాల్) బ్రిడ్జిని నిర్మించాం. వ్యాపారుల కోరిక మేరకే రిటైనింగ్ వాల్‌రోడ్డు కింది నుంచి వారికి అండర్ పాస్ వేయించాం.

-కరుణాకర్, ఆర్అండ్‌బీ ఏఈ

ప్రజలకు న్యాయం చేస్తా



గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో నిర్మించిన బ్రిడ్జి విషయం లో ప్రజలకు న్యాయం చేస్తాం. బ్రిడ్జిని తొలగించాలా? లేదా తగ్గించాలా? అనే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా. అదే విధంగా రోడ్లు, భవనా ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో చర్చించి, సమస్య జఠిలంగా కాకుండా చూస్తాం. ఆడిట్ అధికారులు, సాంకేతిక నిపుణులతో చర్చించి సానుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది.

- బీర్ల అయిలయ్య, ప్రభుత్వ విప్

చికెన్ ధరలు

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.127	208	238
సూర్యాపేట	రూ.125	190	210
నల్లగొండ	రూ.130	190	220

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	588
టీఎంసీలు	306.1010
ఎడమకాల్వకు నీటి విడుదల	5,367
కుడికాల్వకు	9,274
విద్యుత్ కేంద్రం ద్వారా	0
ఎస్ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	300 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	35,315 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	17,341 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	45.41 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	8,564 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	4000 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	644.75 అడుగులు
టీఎంసీలు	4.40
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	24.18 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	240.68 క్యూసెక్కులు

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

● 3న ఆలయ హుండీల లెక్కింపు



సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో శనివారం నిత్యపూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. సుప్రభాతసేవతో మేల్కొల్పిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులు, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో అత్యంత వైభవంగా చేపట్టారు. అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవార్లను ముగ్ధమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో సుదర్శన నారసింహ హోమం నిర్వహించిన అర్చకులు ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయ ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన అర్చకులు సాయంత్రం అలంకార వెండి జోడుసేవలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు, వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి మహా మండపంలో స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్య రుద్ర హవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.52,60,773 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కార్తీక మాసం చివరి శనివారం కావడంతో కొండకింద వ్రత మండపాల్లో 974 జంటలు సత్యదేవుని వ్రతాలు ఆచరించగా కొండపైన, కింద కార్తీక దీపారాధనలు చేసిన మహిళ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి హుండీ లెక్కింపు ఈనెల 3న నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. కొండకింద వ్రత మండపాల్లో ఉదయం 7గంటలకు లెక్కింపును ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

చిన్నారుల నాట్య నివేదన

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో చిన్నారుల నాట్య నివేదన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వేములకొండ మత్స్యగిరి, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయాల చెంత శనివారం ఈశ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నాట్యాచార్యులు సంతోష్‌గుప్త శిష్యరికంలో నాట్యం నేర్చిన చిన్నారులు అద్భుత ప్రావీణ్యం కనబర్చారు. ఆలయ ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో ఏ.భాస్కర్‌రావు చిన్నారులను ప్రశంసించి పత్రాలు అందజేశారు.

స్వచ్ఛ భారత్ మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

భువనగిరి అర్బన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కొత్తగా మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం నీటి, పారిశుధ్య కమిటీ సమావేశంలో అధికారులతో మాట్లాడారు. మన 'మరుగుదొడ్డి-మన ఆత్మగౌరవం, మరుగుదొడ్డిని పరిశుభ్రంగా ఉంచుదాం-ఆరోగ్యంగా జీవిద్దాం' అనే నినాదాలతో ప్రజలను చైతన్యపర్చాలన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఇదివరకు 31,504 మరుగుదొడ్లు నిర్మించగా కొత్తగా మరో 663మరుగుదొడ్ల నిర్మాణాలకు అనుమతులు లభించాయన్నారు. గ్రామానికి నాలుగు లెక్కన జిల్లాలో 1,712 కమ్యూనిటీ సోక్‌పిట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, డీఆర్డీవో టి.నాగిరెడ్డి, డీపీవో సునంద, డీఎంహెచ్‌వో మనోహర్, డీడబ్ల్యూవో నర్సింహరావు, డీఈవో సత్యనారాయణ, నీటి పారుదల ఈఈ నర్సింహ, అదనపు డీఆర్డీవో సురేష్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

అడ్డగూడూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొని మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకే సంవత్సరం వ్యవసాయరంగానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ 22,22,067 రైతులకు రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసిందని అన్నారు. దేశంలోనే రోజు రాష్ట్ర వ్యాప్తం సన్నాలకు రూ.500బోనస్ రైతుల ఖాతాలో జమచేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ పద్మావతి, మండల వ్యవసాయధికారి పాండురంగాచారి, ఏఈవోలు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి ఉన్నారు.

కేజీబీవీలో అతిథి అధ్యాపకులకోసం దరఖాస్తుల ఆహ్వానం

అడ్డగూడూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లి గ్రామంలోని కేజీబీవీ కళాశాలలోని పీజీ సీఆర్‌టీ (జువాలజీ), ఫిజికల్ సైన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. శనివారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పై సబ్జెక్టులకు అతిథి అధ్యాపకుల పోస్టులకు ఆసక్తి గల మహిళలు దరఖాస్తుల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పీజీ ఫిజికల్‌సైన్స్, బీఈడీ, పీజీ జువాలజి, బీడీ అర్హత ఉండాలని సూచించారు. కేజీబీవీ కళాశాలలో ఈ నెల 2వ తేదీ నుంచి 3వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ధ్రువీకరణ పత్రాలను జతపరచాలని కోరారు.

మోడల్ స్కూల్‌లో కీచకుడు

● విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్న టీచర్

● పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

● నల్లగొండ జిల్లా నిడమనూరులో ఘటన





నిడమనూరు మోడల్ పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, (ఇన్‌సెట్‌లో) ఆంజనేయులు

నిడమనూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించడమేగాక తాకరాని చోట తాకుతూ వేధింపులకు గురిచేస్తున్నాడు. పాఠ్యాంశాలతో సంబంధం లేని విషయాలు చెబుతూ విద్యార్థినులను లైంగికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటన తాజాగా నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలోని మోడల్ (ఆదర్శ) పాఠశాలలో వెలుగు చూసింది. సదరు ఉపాధ్యాయుడి వెకిలి చేష్టలతో విసిగిపోయిన విద్యార్థినులు విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారంతా ఉపాధ్యాయుడి తీరుకు నిరసనగా పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. నిడమనూరు ఆదర్శ పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు సోషల్ బోధించే దొడ్డా ఆంజనేయులు అనే ఉపాధ్యాయుడు రెండు నెలల క్రితమే చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చాడు. విద్యార్థులకు ఆయన పాఠాలు చెప్పాల్సిందిపోయి పాఠ్యాంశాలతో సంబంధం లేని విషయాలు మాట్లాడటంతో పాటు బాలికలను తాకుతూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. పుట్టుమచ్చలు ఎక్కడ ఉన్నాయో చూపించాలని, పెళ్లికి ముందు డేటింగ్ చేయవచ్చని తరగతి గదుల్లో చెబుతూ శరీరంపై చేతులు వేస్తూ తమను లైంగికంగా వేధిస్తుండటంతో విసిగామని విద్యార్థినులు ఆ విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు విద్యార్థి నేతలతో కలిసి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు తమను ఇబ్బందులు పెడుతున్నారని, గతంలో పని చేసిన పాత ఉపాధ్యాయ సిబ్బంది కావాలని విద్యార్థినులు నినాదాలు చేశారు. ఉపాధ్యాయుడిని నిలదీయడంతో పాటు ఆయన తీరుపై ప్రిన్సిపాల్‌తో వాదనకు దిగారు. విషయం తెలియడంతో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజుతో కలిసి పాఠశాలను సందర్శించి ఘటనపై ఆరా తీసి ప్రిన్సిపాల్‌ను వివరణ అడిగారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో ఫోన్‌లో మాట్లాడి ఆదర్శ పాఠశాలలో జరిగిన ఘటనపై పారదర్శకంగా విచారణ చేసి నిజాలు రాబట్టాలని, అప్పటి వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు విధులకు రాకుండా చూడాలన్నారు. కాగా, విద్యార్థినులను కన్నబిడ్డలుగా భావించి పాఠాలు చెప్పానని, వారిపై తనకు ఎలాంటి దురుద్దేశం లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు ఆంజనేయులు తెలిపారు. గతంలో పని చేసిన పాఠశాల నుంచి బదిలీపై వస్తుంటే వెళ్లొద్దంటూ అక్కడి విద్యార్థినులు ఏడ్చారని ఆయన గుర్తు చేశారు. పాఠశాలలో జరిగిన ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చానని ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల తెలిపారు.



పాఠశాలలో ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నిశ్శబ్దాన్ని

ఛేదిస్తున్నారు

(5వ పేజీ తరువాయి)

చికిత్సలు, 4,124 మంది సెక్స్ వర్కర్లు, 406 మంది స్వలింగ సంపర్కులకు ప్రతీ మూడు నెలలు, ఆరు నెలలకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

వ్యాధికి దూరం ఇలా..

హెచ్ఐవీ బాధితులు వ్యాధిని దూరం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖాధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలి. క్రమం తప్పకుండా మందులు వాడాలి. మనస్సును స్థిరంగా ఉంచుకోవాలి. ప్రతీ రోజు యోగా, వ్యాయామం చేయడంతో పాటు పౌష్ఠికాహారం తీసుకోవాలి. హెచ్ఐవీ వైరస్ శరీరంలోని రోగనిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందుకోసం రోగనిరోధక శక్తి తగ్గకుండా కాపాడుకోవాలి. ధూమపానం, మద్యపానం అలవాట్లను కచ్చితంగా మానుకోవాలి. లైంగిక సంపర్కంలో పాల్గొనే సమయంలో విధిగా కండోమ్ వినియోగించాలి.

పూర్తిగా రూపుమాపేందుకు కృషి



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌ను పూర్తిగా రూపుమాపేందుకు కృషి చేస్తున్నాం. గతం కంటే ప్రస్తుతం పాజిటివ్ శాతం తగ్గింది. ప్రతీ ఒక్కరు విధిగా ఆరు నెలలకోసారి హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధిబారిన పడిన బాధితులు భయాందోళనకు గురికావొద్దు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నియంత్రణ చేసుకోవచ్చు. ఎయిడ్స్ వ్యాధిపై గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల్లో కళాజాతాల ద్వారా, వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

● సుధాకర్, నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్



ఘనంగా శివకల్యాణం



సూర్యాపేటలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేటఅర్బన్, హుజూర్‌నగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కార్తీక మాస సందర్భంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలోని అన్నపూర్ణసహిత దేవాలయంలో శివపార్వతుల కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వలివేటి వీరభద్రశర్మ, సాగర్‌శర్మ స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో అలంకరించి స్వామివారికి కల్యాణం నిర్వ హించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణం తిలకించారు. హుజూర్‌నగర్ మండల పరిధిలోని నల్లకట్ట శ్రీసంతానకామేశ్వరి శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో కోటి దీపోత్సవం నిర్వహించారు. సహస్ర లింగార్చన, లక్షబిల్వార్చన, రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.





హుజూర్‌నగర్‌లో కోటి దీపోత్సవంలో దీపాలు వెలిగించిన భక్తులు

సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



ఎమ్మార్పీ ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

పెద్దఅడిశర్లపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయడంతో పాటు పే స్కేల్ అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పీఏపల్లి మండల వనరుల కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతేడాది సెప్టెంబరులో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు హన్మకొండలో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మద్దతు తెలిపారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నెలరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో డిసెంబర్ మొదటి వారంలో సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ నిరసనకు పీఆర్‌టీయూ, యూటీఎఫ్, టీఆర్‌టీఎఫ్, టీపీయూఎస్ సంఘాలు మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, జహీంగీర్‌పాషా, గోవింద్, ప్రేమ్‌సాగర్, కేజీబీవీ ఉద్యోగులు కల్యాణి, సుజాత, లక్ష్మి, శకుంతల, స్వప్న, సావిత్రి, పావని, అశ్విని మరియు నాన్‌టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే బి. లక్ష్మారెడ్డి



దున్నపోతులగండి ఎత్తిపోతల పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించబడే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలో నిర్మాణమవుతున్న దున్నపోతుల గంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను శనివారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. లిఫ్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాదిలోగా రైతులందరికీ సాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. రైతుల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దర్గా ఉర్సు



ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉర్సు ఉత్సవ నిర్వాహకుడు బీజని మధుకుమార్

ఆలేరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆలేరు పట్టణంలో జిందాస మదార్ సాహేద్ దర్గా ఉర్సు ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై దర్గా వద్ద పూజలు నిర్వహించారు. ఉర్సు నిర్వాహకులు బీజాని మధుకుమార్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పూలమాలతో, శాలువాతో సన్మానించారు. ఉర్సు ఉత్సవానికి హాజరు కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలియజేశారు. దర్గా వద్ద భక్తులు దీపారధన నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేటలోని ఏరియా ఆసుపత్రిలో ఆయన డయాలసిస్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. 5 యంత్రాలతో అర్హులకు డయాలసిస్ సేవలు అందించనున్నట్లు తెలిపారు. డయాలసిస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకుని కిడ్నీ బాధితులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన నమ్మకమైన వైద్య సేవలు అందుతాయని, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లను ఆశ్రయించి ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దని అన్నారు. త్వరలోనే ఏరియా ఆసుపత్రిలో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మరో కార్యక్రమంలో 85మంది లబ్ధిదారులకు రూ.23లక్షల విలువైన కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో డీసీహెచ్ఎస్ డాక్టర్ చిన్నా నాయక్, సూపరింటిండెంట్ డాక్టర్ ఈశ్వర్, ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, పున్న జగన్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

భువనగిరి రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించి, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని భువనగిరి ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి సూచించారు. శనివారం భువనగిరి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండలాలకు సంబంధించి మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి 3,003 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో ఇప్పటి వరకు 371 దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించగా దాదాపు 600 దరఖాస్తులను ఆమోదింప జేశారు. మిగితా 2032 దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 2024 వరకు దరఖాస్తులన్నింటినీ పరిశీలించి అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేస్తామన్నారు. నూతనంగా ఓటు దరఖాస్తు చేసుకునేందుకు గాను నవంబరు 28 వరకు గడువు ముగిసిందన్నారు. నూతన ఓటరు జాబితాను రూపొందించి అర్హులైన వారికి బీఎల్‌వోలు, పోస్టల్ అడ్రస్ ద్వారా ఓటరు కార్డును అందజేస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్లు కోట్ల కల్యాణ్, ప్రణయ్, ఆర్ఐలు భద్రయ్య, లోకేందర్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

భువనగిరి గంజ్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): భువనగిరిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు చెల్లించాల్సిన పెండిగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి ఎదుట నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు సుగుణ, సులోచన, లక్ష్మీ, వాణి, భారతమ్మ, ఉపేందర్, నరసింహ పాల్గొన్నారు.

ఆర్టీసీకి ఆదాయం పెంచాలి: డీఎం

యాదగిరిగుట్ట రూరల్, నవంబరు 30, (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపో ఆదాయాన్ని పెంచేందుకు కార్మికులు కృషి చేయాలని ఆర్టీసీ డీఎం బండారపు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎండి. సజ్జనార్ ఆదేశం మేరకు ఆర్టీసీ కార్మికులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులతో సత్ప్రవర్తనతో ఉండి ఆర్టీసీ బస్సులలో ఎక్కువ ప్రయాణికులు ప్రయాణం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐ ప్రవీన్‌కుమార్, హనుమాన్‌నాయక్, ముత్యాలు, మనోజ్, జాకబ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

భూదాన్‌పోచంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో శనివారం అఖిలపక్షం నాయకులు ధర్నా నిర్వహించారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కుతాడి యాదగిరి అనే వ్యక్తి గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు అందెల హరీష్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచు పడాల సతీష్‌చారి, అఖిలపక్షం నాయకులు రంగ జ్యోతి విశ్వనాథం, మార్త సత్యనారాయణ, తోట శ్రీనివాస్, పత్తి భిక్షపతి, కొంతం శంకర్ గౌడ్, బీరెడ్డి సందీప్‌రెడ్డి, రంగ భాస్కర్, కట్ట శేఖర్‌రెడ్డి, లింగాల సురేష్, ప్యాట చంద్రశేఖర్, గౌతంరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

వలిగొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పీఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత పనుమటి నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని టేకులసోమారం గ్రామ ప్రభుత్వ పాఠశాలకు రూ.60వేల విరాళాన్ని అందజేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు పనుమటి మమత, గ్రామస్థులు చేగూరి గోపాల్, జంగయ్య, రాజమల్లు, కలుకూరి బాలనర్సింహ, కాసుల పరమేష్, అశోక్ పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు దోహదం

భువనగిరి గంజ్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని సువాలి ఎస్టేట్ చైర్మన్ పులిమామిడి సుభాష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూ డైమెన్షన్ పాఠశాలలో శనివారం ఇంటర్ స్కూల్ క్రికెట్ పోటీలు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకునేందుకు అవకాశం ఉందన్నారు. పాఠశాల డైరెక్టర్ సుచిత్ర, ప్రిన్సిపల్ ఇనగల స్వేతరెడ్డి, రూపాలి, పీఈటీలు అశోక్, నవ్య పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

ఆలేరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అశువులు బాసిన అమరవీరులను స్ఫూర్తిగాతీసుకుని ప్రజాసమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సందర్భంగా ఆలేరులో పార్టీ జెండా ఎగురవేసి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మొరిగాడి అశోక్, రమేష్, అజయ్, గనగాని మల్లేష్, కాసుల నరేష్, నవీన్, ఖాలీల్, మతీన్, కిష్టయ్య, గొడుగు దాసు, అంజమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్లన్నీ చట్ట విరుద్ధమే

ఆలేరు రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు చేస్తున్న ఎన్‌కౌంటర్లు అన్నీ చట్ట విరుద్ధమేనని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని శారాజీపేటలో ఐల వీరస్వామి 26వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన జీవించే హక్కును ఈ ఎన్‌కౌంటర్ల ద్వారా హరించి వేస్తున్నారన్నారు.

99.70 శాతం సర్వే పూర్తి

(5వ పేజీ తరువాయి): నగరశివారు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. మరికొంతమంది జీవనోపాధి కోసం వలస వెళ్లారు. అయితే సర్వే చేపట్టేందుకు ఆయా కుటుంబాల ఇళ్ల వద్దకు అధికారులు వెళ్లినప్పుడు వివరాలు ఇచ్చేందుకు అందుబాటులో లేరు. జిల్లా వ్యాప్తంగా సుమారు 34వేల కుటుంబాలకు సంబంధించిన వివరాలు ఇలా నమోదు చేయాల్సి ఉంది. రామన్నపేట, అడ్డగూడూరు, రాజపేట మండలాల్లో కొన్ని కుటుంబాల వివరాలు నమోదు చేయాల్సి ఉంది. అయితే వీరిలో చాలా మంది హైదరాబాద్‌లోనే వివరాలు నమోదు చేసుకున్నట్టు అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ఎవరైతే ఇప్పటికీ వివరాలు నమోదు చేసుకోలేదో వారికి సంబంధించిన వివరాలు తీసుకునేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఆయా మండలాలకు అధికారుల బృందం వెళ్లి, సమగ్ర వివరాలను ఫోన్ ద్వారా తెలుసుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు సమగ్ర కుటుంబ సర్వే వెబ్‌సైట్ పోర్టల్‌లో ఒక ప్రాంతంలో నమోదు చేసిన కుటుంబ వివరాలు, మరో ప్రాంతంలో చేసుకునేందుకు వీలుండదు. దీంతో కుటుంబాలు ఎన్ని అనే లెక్క స్పష్టంగా తేలనుం ది. ఈ సర్వేతో జనాభా లెక్కలతో పాటు సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. అన్ని వర్గాలపై ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది.

సర్వే వివరాలు, ఆన్‌లైన్ నమోదు ఇలా..

మండలం	సర్వే పూర్తయిన డేటా	ఆన్‌లైన్ అయిన కుటుంబాలు
అడ్డగూడూరు	10,991	10,205
ఆలేరు	9,083	9,082
ఆత్మకూరు	10,594	10,335
భువనగిరి	15,228	15,606
బీబీనగర్	15,809	15,872
బొమ్మలరామారం	10,676	10,463
చౌటుప్పల్	14,482	14,530
గుండాల	11,757	11,221
మోటకొండూరు	8,600	8,618
మోత్కూరు	5,896	5,659
నారాయణపూర్	16,673	15,673
పోచంపల్లి	10,796	10,704
రాజపేట	13,538	12,472
రామన్నపేట	19,437	16,520
తుర్కపల్లి	10,611	10,753
వలిగొండ	21,146	15,448
యాదగిరిగుట్ట	10,694	10,687
మొత్తం	2,15,011	2,03,547

పట్టణాల్లో పెరిగిన కుటుంబాలు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివస్తున్న ప్రజలకు సంబంధించిన సరైన ఆధారాలు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. సమగ్ర కుటుంబ సర్వే తో ప్రభుత్వానికి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించేందుకు సులువు కానుంది. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు సమాచారం ఇచ్చి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సేకరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని కుటుంబాలు భువనగిరి తోపాటు ప లు మునిసిపాలిటీల్లో ఇళ్లను నిర్మించుకుని అక్కడే నివాసం ఉంటున్నారు. వీరంతా గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా పట్టణ ప్రాంతాల్లోనే సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదు చేయించుకున్నారు. దీంతో పట్టణ ప్రాంతాల్లో కుటుంబాల సంఖ్య పెరిగి, గ్రామీణ ప్రాంతాల్లో తగ్గింది. మరోవైపు ఈ సర్వే ద్వారా జిల్లాలోని జనాభా, ఇతర వివరాలు కూడా తేలనుంది.



సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్

సర్వే వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్



సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తున్నాం. జిల్లాలో 99.70శాతం కుటుంబాలకు సంబంధించిన సర్వే పూర్తి చేశాం. సర్వే వివరాలను 98.72 శాతం మేర ఆన్‌లైన్ చేశాం. జిల్లాలోని గ్రామపంచాయతీల్లో సర్వే నిర్వహించేందుకు కుటుంబాల వద్దకు అధికారులు రాని పక్షంలో స్థానిక గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల్లో సంప్రదించాలి. వందశాతం సర్వే పూర్తికి సహకరించాలి. జిల్లాలోని 17మండలాలకు ఎంపీడీవోలను నోడల్ అధికారిగా, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాం. ఆరు మునిసిపాలిటీలకు కమిషనర్లను నోడల్ అధికారులుగా నియమించాం.

-కె.గంగాధర్, అదనపు కలెక్టర్

వాదనల నడుమ మునిసిపల్ సభ

- ఇంటిగ్రేటెడ్ పూర్తికి రూ.89లక్షల కేటాయింపు
- కలెక్టరేట్‌కు చెల్లించాల్సిన బిల్లు తిరస్కరణ

భువనగిరి టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మూడు మాసాల అనంతరం శనివారం జరిగిన భువనగిరి మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పాలక పక్షం, అధికారులపై విపక్ష సభ్యులు తారెత్తారు. 15 ఎజెండా అంశాలతో చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశం ఆద్యంతం వాదనల నడుమ కొనసాగింది. భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రూ.3,18,166 నిర్వహణ బిల్లును కౌన్సిల్ ఏకగ్రీవంగా తిరస్కరించింది. జిల్లా స్థాయి వేడుకలకు కలెక్టరేట్ బిల్లులను చెల్లించాలి కానీ ఆ భారాన్ని మునిసిపాలిటీపై మోపడం సరికాదని బీఆర్ఎస్ కౌన్సిలర్ ఏవి కిరణ్‌కుమార్, బీజేపీ సభ్యుడు రత్నపురం బలరాం వాదించారు. ప్రజలు చెల్లించిన పన్నులను పట్టణాభివృద్ధికే వినియోగించాలి కానీ అధికారిక కార్యక్రమాలకు ఎలా మళ్లిస్తారంటూ అధికారులను నిలదీశారు. ఇందుకు పార్టీలరహితంగా కౌన్సిలర్లందరూ మద్దతు తెలుపుతూ బిల్లును తిరస్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అలాగే పట్టణంలో అభివృద్ధి పనుల పేరిట అవకతవకలు జరుగుతున్నాయని, ఆస్తి పన్ను సవరింపు పేరిట కొద్ది మంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం తదితర పనులు, అక్రమ వసూళ్లపై విచారణ జరుపాలంటూ విపక్షాలు గట్టిగా పట్టుపట్టాయి. అలాగే తమ వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సమాచారాన్ని కూడా ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎండీ.అజీమొద్దీన్, ఎండీ.నాజీయా, పంగరెక్క స్వామి, కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, తంగెళ్లపల్లి శ్రీవాణి, పడిగెల రేణుక, పచ్చర్ల హేమలత, బీజేపీ కౌన్సిలర్లు జనగాం కవిత, నల్లమాస సుమ అన్నారు. తాము ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ఎజెండాలో చేర్చలేదంటూ పలువురు సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర్లు, కమిషనర్ పి.రామాంజుల్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే అభివృద్ధి పనులు సాగుతున్నాయని, పనుల్లో ఎలాంటి అవకతవకలు లేవని స్పష్టం చేశారు. కాగా అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనుల పూర్తికి 15వ ఆర్థిక సంఘం, మునిసిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.89లక్షలను కేటాయించారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో పలు ప్రాంతాల్లో సుమారు రూ.13లక్షల వ్యయంతో చేపట్టనున్న 11 అభివృద్ధి పనులకు, జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఉన్న మాధవరెడ్డి పార్కును రూ.10లక్షలతో అభివృద్ధి, భారత్ థియేటర్ ఎదురుగా ఉన్న మునిసిపల్ ఖాళీ స్థలానికి రూ.8లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

చట్టాలపై అవగహన ఉండాలి

రామన్నపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై ప్రతిఒక్కరూ అవగహన కలిగి ఉండాలని రామన్నపేట డిప్యూటీ తహసిల్దార్ శివగణేష్‌కుమార్ సూచించారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో శనివారం జరిగిన సివిల్ రైట్స్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టాలపై అవగహన కలిగి ఉండడంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ఎస్సీ కాలనీలో రెండు విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేష్, శోభ, శ్రీధర్, ఎస్సీ వసతి గృహం వార్డెన్ కె.సుధాకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : కుల వివక్ష పాటించినా, కులం పేరుతో దూషించినా కేసులు నమోదు అవుతాయని మోత్కూరు ఎస్ఐ డి.నాగరాజు హెచ్చరించారు. శనివారం మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీహెచ్‌సీ డాక్టర్ హేమంతకుమార్, ఆర్ఐ సుమన్, వార్డు కౌన్సిలర్ కూరెల్ల కుమారస్వామి, వార్డెన్ రాజాలుబాయి పాల్గొన్నారు.

దివీస్ ఉద్యోగుల రక్తదానం



రక్తదానం చేస్తున్న పరిశ్రమ ఉద్యోగులు

చౌటుప్పల్ టౌన్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ పట్టణంలోని దివీస్ పరిశ్రమలో శనివారం సూర్యచంద్ర దివి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 360 మంది పరిశ్రమ ఉద్యోగులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్స్ ఎస్. రామకృష్ణ జి. హేమంత్ కుమార్, పి. శ్రీనివాస్ రావు, జీఎం లు పి.సుధాకర్, జి.బాలకిషోర్, సీనియర్ మేనేజర్లు వీరయ్య, శివప్రసాద్, లైజాన్ ఆఫీసర్ బీకేకే చౌదరి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ హస్పిటల్, అరోహి హస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు రక్తాన్ని సేకరించాయి.

కల్తీ ఆహార ఘటనలపై ప్రభుత్వం స్పందించాలి



రామన్నపేటలో తరగతులను బహిష్కరిస్తున్న విద్యార్థులు

భువనగిరి గంజ్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో సంభవిస్తున్న కల్తీ ఆహార ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. జిల్లా కేంద్రంలోని భువనగిరి ప్రభుత్వ పాఠశాల, ప్రిన్స్‌కార్నర్ వద్ద బైఠాయించి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు చింతల శివ, లావుడియా రాజు, అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్, విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఫుడ్ పాయిజన్ మరణాలు రాష్ట్రంలో సంచలనం కాగా ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించక పోవడం దారుణమన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను ఆకాంక్షించే ప్రభుత్వం మధ్యాహ్న భోజనాలకు సరిపడా బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈర్ల రాహుల్, భవాని శంకర్, మహేష్, చింటు, సతీష్, భానుప్రకాష్, చందు, లోకేష్, కార్తీక్ పాల్గొన్నారు.

రామన్నపేట: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రామన్నపేటలో ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బత్తిని సందీప్‌కుమార్, వేణు శివకుమార్, సంతోష్, నరేష్, తాటిపాముల ఉదయ్‌కుమార్, ఎలేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలో పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి బంద్ పాటించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు చరణ్, రితీష్, సాయికిరణ్, మహేష్, విష్ణు, శంకరయ్య, భానుప్రకాష్, మణికంఠ, అశోక్, హరీష్ పాల్గొన్నారు.

గుండాల: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం గుండాల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలలను బంద్ చేయించారు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దార సతీష్, నాయకులు దేవరబోయిన ప్రశాంత్, మేకల రమేశ్, సాయి పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున శనివారం స్వామి వారి ఉత్సవాలు అయ్యప్ప భక్త సమాజం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో స్వామివారికి సుప్రభాత సేవ, అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తికి అష్టాభిషేకములు, మహాగణపతి హోమం, ఉష పూజ నిర్వహించారు. రాత్రి అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు పోచంపల్లి పట్టణంలోని పురవీధులగుండా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేకంగా దేవాలయం ఈశాన్య భాగములో స్వామివారి దివ్య ఆరాటు (చక్రస్నానం), ధ్వజారోహనం, హరిహరాసనం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి భక్త సమాజం ఆధ్వర్యంలో భజనలు, కీర్తనలు నిర్వహించారు. ఉత్సవాల్లో అయ్యప్ప భక్త సమాజం ప్రతినిదులు రాపోలు రామచంద్రం, భారత లవకుమార్, ఎన్నం శివకుమార్, మెరుగు గోపాల్‌యాదవ్, రేపాక జగన్‌గుప్తా, బొడిగె బాబుగౌడ్, గంగపురం వెంకటేశ్‌గౌడ్, బొబ్బల జైపాల్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, బొడిగె లింగంగౌడ్, కీర్తి సంజీవ, దోర్నాల గణేష్, చిలువేరు బాలనర్సింహ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

ఆలేరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో అయ్యప్ప సేవా సమితి చేపడుతున్న అయ్యప్పస్వామి నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా మండలంలోని శివలాల్‌తండాకు చెందిన తేజావత్ మీనా-శ్రీకాంత్‌నాయక్ రూపాయలు 1లక్ష 18వేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా తన బ్యాంకు సొంత చెక్కును ఆలేరు నిర్వహ సమితి ప్రతినిధి మొరిగాడి వెంకటేష్‌కు శనివారం అందజేశారు. అయ్యప్ప మాలధారులు అంబాల హరీష్, పాశికంటి శ్రీనివాస్, సీస ప్రవీణ్, బైరపాక నరేష్, గుండ్లపల్లి స్వామి, నవీన్ పాల్గొన్నారు.

రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

తుర్కపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రుణమాఫీ కాని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జేఎం ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పలుకుబడితో భూకబ్జాలు చేసే వారిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చేనూరి కైలాస్ ప్రధాన కార్యదర్శిగా పాంగాల బాలరాజు, సహాయ కార్యదర్శిగా సిలివేరు రజిత, చీనూరి పెంటయ్య, ఉపాధ్యక్షులుగా రత్నం అంజయ్య, భానోతు లక్ష్మతి, సిలివేరు స్వరూప, కోశాధికారిగా కొండ అంజమ్మ, కాశబోయిన పెద్దులును ఎన్నుకున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

● డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ శిల్పిని

మోత్కూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శిల్పిని హెచ్చరించారు. శనివారం మోత్కూరు పీహెచ్‌సీని, పొడిచేడులో నిర్మిస్తున్న పీహెచ్‌సీ సబ్‌సెంటర్ భవనాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. పీహెచ్‌సీలో రికార్డులు, ఔషదాలను ఆమె పరిశీలించారు. పీహెచ్‌సీ సిబ్బంది, ఆశాకార్యకర్తలతో ఆమె సమీక్ష నిర్వహించి పీహెచ్‌సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ సక్రమంగా చేయాలన్నారు. డాక్టర్లు హేమంత్‌కుమార్ ఉన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

మోత్కూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వ విజయోత్సవాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై శనివారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని పాలడుగు, దత్తప్పగూడెం, అనాజిపురం గ్రామాల్లో వారు ఆట, పాటల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కళాకారులు ఎర్ర చరణ్‌రాజ్, ఎండి.జహంగీర్, మందుల కృష్ణ, తాటిపాములు శంకర్, సుడి లావణ్య, భూపతి సిద్దులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

భువనగిరి రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. శనివారం మండలంలోని బస్వాపూర్ జడ్పీ హైస్కూల్‌లో సీపీఐ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంటగది ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా చూడాలన్నారు. ఆయన వెంట నాయకులు ఉడుత రాఘవులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

చౌటుప్పల్ టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని క్లబ్ అధ్యక్షుడు సామిడి రాఘవరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఆర్డీవో శేఖర్‌రెడ్డికి చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రతినిదులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి .శ్రీశైలం , ఉపాధ్యక్షుడు దొడ్డి రాములు కోశాధికారి ముత్యాల హనుమంత్ రెడ్డి, ప్రతినిదులు పందుల నర్సింహ్మా, ఉబ్బు లింగస్వామి, బి. సందీప్ కుమార్, కొత్తమాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమాచారం

విజయోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

భువనగిరి టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): భువనగిరి పట్టణంలో ఈ నెల 1 నుంచి 9 వరకు ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ పి.రామాంజుల్‌రెడ్డి శనివారం తెలిపారు. పట్టణంలోని 35వార్డులకు 35 మంది నోడల్ అధికారులను, 35మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. ప్రతి రోజూ నిర్ధేశిత వార్డులలో విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 9 రోజుల పాటు రోజుకో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వార్డుల పరిశుభ్రత సమస్యలను పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ విజయోత్సవాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మునిసిపల్ కార్యాలయంతో పాటు పట్టణంలోని చౌరస్తాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

నేటి నుంచి బీజేపీ యాత్రలు

భువనగిరి టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో డిసెంబరు 1 నుంచి 5 వరకు బీజేపీ ఆధ్వర్యంలో జిల్లాలో యాత్రలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ తెలిపారు. శనివారం భువనగిరిలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ 6 హామీలు, 66 అబద్దాలపై చార్జీ షీట్ విడుదల చేయనున్నట్లు తెలిపారు.

ఆలేరులో కబడ్డీ జట్ల ఎంపిక

ఆలేరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కబడ్డీ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు ఆలేరు పట్టణంలో 71వ సీనియర్స్ మహిళల కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫెండ్స్ క్లబ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కారదర్శి ఫెండ్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూల నాగయ్య ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న ఫెండ్స్‌క్లబ్ ఆవరణలో ఉదయం 10గంటలకు సెలెక్షన్స్ జరుగుతాయని అన్నారు. ఈ ఎంపికకు హాజరయే మహిళా క్రీడాకారిణులు 70కిలోల లోపు బరువు కల్గి ఉండాలని ఆధార్‌కార్డు వెంట తీసుకొని రావాలని సూచించారు. ఎంపికైన జిల్లా జట్టు డిసెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుదని తెలిపారు.

శారాజీపేటలో భగవద్గీత పోటీలు

ఆలేరు రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శారాజీపేటలో గల గీతా స్తూపం ఆవరణలో ఉదయం 11 గంటలకు అమెరికాలోని నారాయణాశ్రమం ఆధ్వర్యంలో భగవద్గీత పోటీలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు గట్టు వేణుగోపాల స్వామి తెలిపారు. భగవద్గీతలోని 15వ అధ్యాయంలో 20 శ్లోకాలు వినిపించిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడవ బహుమతి రూ.5వేలను ఇవ్వనున్నామన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఏర్పాటు చేసుకున్న 8, 9, 10వ తరగతులకు చెందిన విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు.

మాలల సింహ గర్జన విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి): హైదరాబాదులో డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ మాల మహానాడు కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య కోరారు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జరిగే ఈసభకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, గాయకుడు రచయిత రేచర్ల రాజేష్ హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్టగాలిబ్, బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, గుండమల్ల మల్లేష్ పాల్గొన్నారు

ఆలేరు: సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహిస్తున్న మాలల సింహగర్జన బహిరంగ సభకు మాలలు, మాలల ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా నాయకులు నీలం వెంకటస్వామి, తుంగ కుమార్ కోరారు. శనివారం ఆలేరులో జరిగిన మాలమహానాడు సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు శీకిషం శ్రీనివాస్, గూడుకుంట్ల యాకూబ్, మద్దెల యాదగిరి, దాసరి రాంచందర్, బొడ్డు మహేష్, కూడుదుల భాస్కర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా రాందాస్

మోటకొండూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వర్టూరు గ్రామంలో శనివారం నిర్వహించిన గౌడ సంఘం ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా సూదగాని రాందాస్ గౌడ్ వరుసగా ఏడోసారి ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా అయితగాని నర్సయ్య, కోశాధికారిగా పల్లె అయిలయ్య గౌడ్, డైరెక్టర్లుగా పల్లె లక్ష్మి, సూదగాని లక్ష్మినారాయణ గౌడ్, గడ్డమీది ముత్తయ్య గౌడ్, వీరయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, బాలరాజు గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రాందాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

రోడ్డు మరమ్మతు చేయాలి

రామన్నపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రామన్నపేట నుంచి కొమ్మాయిగూడెం వెళ్లే రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగటి ఉపేందర్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేసి అనంతరం డీఈఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్, డీవైఎఫ్ఐ మండల నాయకులు గుణగంటి మల్లేశం, ఆకిటి శ్రీనివాస్, జల్లెల మల్లేశం మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.